సంక్షేమ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుద్దాం

ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుద్దామని ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని ప్రజలను కోరారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమం పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ప్రస్తుతం అర్హత కలిగిన వారందరికీ స్థలాలిచ్చి సొంతింటి కలను సాకారం చేయాలని రెవెన్యూ, హౌసింగ్ అధికారులకు సూచించారు. జగనన్నను నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జెబూన్నీసాలు, వార్డు ఇన్‌చార్జి యూసోఫ్, కౌన్సిపల్ పెన్నారషీద్, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు పంపిణీ..

ముద్దనూరు : మండలంలోని యామవరం గ్రామంలో బుధవారం దివ్యాంగులకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ట్రై సైకిళ్ళు, చెవిటి మిషన్‌లు పంపిణీ చేశారు. అనంతరం ముద్దనూరులోని క్రైస్తవులకు మన్నా చర్చిలో 70 మంది చర్చి ఫాస్టర్లకు క్రిస్మస్ పర్వదిన సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, సీనియర్ నాయకుడు బాల మునిస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గతానికి ఇప్పటికీ తేడాను గమనించండి..

కొండాపురం : చంద్రబాబు పాలనకు జగన్ పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి కోరారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తాళ్లప్రొద్దుటూరు గ్రామ సచివాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీజెండాను ఆయన అవిష్కరించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాల బోర్డును అవిష్కరించి మాట్లాడారు. తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో పలు సంక్షేమ పథకాలతో మొత్తం రూ.30.64 కోట్లు అవ్వతాతలకు, అక్కాచెల్లమ్మలకు డ్వాక్రా మహిళలకు అందిందన్నారు. చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికల్లో గ్యాస్ సీలిండర్లు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఫ్రీ అంటూ తప్పుడు హామీలతో మీ ముందుకు వస్తే ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుతో మీ ఆరోగ్యం పదిలం


జగనన్న ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న వైఎస్ కొండారెడ్డి

చాక్రాయపేట : జగనన్న ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే మీ ఇంట్లో రూ.25 లక్షలు ఉన్నట్లేనని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని సురభి గ్రామ సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు చేయించుకున్న వారికి రూ.5 క్షలు ఇచ్చేవారన్నారు. ఇప్పటి ప్రభుత్వంలో వైద్యులను ఇంటి వద్దకే పంపి వైద్య పరీక్షలు చేయించడమేకాకుండా పెద్ద పెద్ద జబ్బులను గుర్తించి వారు వైద్యం చేయించుకోవడానికి ఆరోగ్యశ్రీ మొత్తాన్ని ఒకేసారి రూ.25 లక్షలకు పెంచారన్నారు. ఎవరైనా అర్హులై ఉండి జగనన్న ఆరోగ్యశ్రీ కార్డు రాక పోతే వెంటనే మీ వలంటీరుకు చెపితే వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్డు ఇప్పిస్తారన్నారు. జగనన్నను ప్రతి కుటుంభం ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, ఎంపీడీవో శివారెడ్డి, సర్పంచు శ్రీనివాసులు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని పార్టీ వర్గాలు తెలిపాయి. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధనలు చేసి మెగా రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.


వైఎస్ జగన్.. ముందస్తు జన్మదిన వేడుకలు


రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కోళ్ల భాస్కర్, సూరి ఆధ్వర్యంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్పలు ముఖ్య అతిథులుగా హాజరై రోగుల సమక్షంలో కేక్ కట్‌చేసి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సెల్వారాజ్, జేసీఎస్ కన్వీనర్ చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే స్థానిక వైఎస్‌వీఆర్ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలను విద్యార్థినుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు హ్యాపీ బర్త్‌డే జగన్ మామయ్య అంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

నల్లపురెడ్డిపల్లె గ్రామంలో..

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ పుట్టిన రోజును పురస్కరించుకుని నల్లపురెడ్డిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులంతా విష్ యు హ్యాపీ బర్త్‌డే సీఎం జగన్ మామ అనే అక్షరాల రూపంలో నిలబడి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



అక్షరాలలో నిలబడిన విద్యార్థులు

వేములలో..

వేముల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు ఎంపీపీ దంపతులు చల్లా గంగాదేవి, చల్లా వెంకటనారాయణల ఆధ్వర్యంలో వేములలో బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరిగిన ఈవేడుకలకు వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ వెంకటబయపురెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాలలోని 250 మంది విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీతోపాటు పదవ తరగతి విద్యార్థినులకు పరీక్షా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల తనిఖీ

వేంపల్లె : యోగివేమన యూనివర్శిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల సెమిష్టర్ పరీక్షలను బుధవారం యూనివర్శిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఈశ్వరరెడ్డి, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ గంగయ్యలు తనిఖీ చేశారు. వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ, మొదటి సంవత్సరాలకు చెందిన 111 మంది విద్యార్థులు ఉండగా.. అందులో 109 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారన్నారు. పరీక్షలు సక్రమంగా జరుగుతున్నాయన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

వేముల : వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నూతనంగా నియమింపబడిన లింగాల ఉషారాణి బుధవారం తెలిపారు. తనకు బాధ్యతలు అప్పగించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

పనులను త్వరగా పూర్తిచేయాలి

సింహాద్రిపురం : ప్రభుత్వం నిర్దేశించిన విద్యుత్ పనులను శరవేగంగా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ఎస్.రమణ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగులు సరైన సమయంలో స్పందిస్తే రైతులు పంటలు పండించి పది మందికి ఆహారం ఉత్పత్తి చేస్తారన్నారు. రైతులకు కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు విడుదల చేయడంలో జాప్యం లేకుండా చేయాలన్నారు. పులివెందుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

జమ్మలమడుగు : పట్టణంలోని 17వ వార్డులో బుధవారం ఆరోగ్య శ్రీకార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. చైర్‌పర్సన్ శివమ్మ పాల్గొని నిరుపేదల ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు వైద్యం చేయించుకోవటానికి రూపొందించిన ఆరోగ్య శ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

కమలాపురం : అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపారు.